అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## గద్వాల చీరలు, ఉత్పత్తుల ఎగుమతులు పెంచుతాం

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 31 : జిల్లాలోని గద్వాల చీరలు, వ్యవసాయ ఇతర ఉత్పత్తుల ఎగుమతిని పెంచేందుకు అవసరమైన వసతులు కల్పిస్తామని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాను ఎగుమతి హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. గద్వాల చీరలు, పత్తి, పల్లీ, మామిడి, బియ్యం వంటి ఉత్పత్తులు పెద్ద ఎత్తున అవుతున్నాయని, వాటి ఎగుమతికి అవకాశాలు పెంచాలని సూచించారు. దేశంలో నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొని గద్వాల చీరలను ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నారు. టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో ఆమోదించాలన్నారు. టీ-ఫ్రైడ్ కింద మహిళా లబ్ధిదారులు 45 శాతం సబ్సిడీకి అర్హులు కాగా, పురుష లబ్ధిదారులు 35శాతం సబ్సిడీని అందుకుంటారన్నారు. ఎస్సీ,ఎస్టీ కేటగిరీ అభ్యర్థులకు 25 యూనిట్ల సబ్సిడీ మంజూరీకి ఆమోదించినట్లు చెప్పారు. సమావేశంలో ఈ కామర్స్ డిప్యూటీ డైరెక్టర్ సుధీర్‌పాల్, రామలింగేశ్వరకామ్లే, కులకర్ణి, సుజాత, లక్ష్మణ్, అయ్యపురెడ్డి, అశోక్, గోవిందయ్య, సక్రియానాయక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

***బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి..***

జములమ్మ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జములమ్మ బ్రహ్మోత్సవాలపై సంబంధిత శాఖ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారం ఆలయానికి భక్తులు ఎక్కువగా వస్తారని, ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. జములమ్మ రిజర్వాయర్ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాస్‌రావు, ఈ వో పురేందర్, తాసీల్దార్ మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ దశరథం ఉన్నారు.

# వృద్ధులకు అండగా ఉండాలి

- వారి సంక్షేమానికి చట్టాలు
- సమస్యల కోసం 14567 టోల్‌ఫ్రీ
- కలెక్టర్ ఆదర్శ్ సురభి

సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జనవరి 31 : వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి, న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి తల్లిదండ్రులు, పయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 సహా అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉంటుందన్నారు. వృద్ధులకు ఏదైనా సమస్యలు వస్తే టోల్‌ఫ్రీ 14567 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. వృద్ధులకు ఏమైనా సమస్యలుంటే నేరుగా ఆర్డీవోను సంప్రదించవచ్చని చెప్పారు. దరఖాస్తు స్వీకరించిన 90 రోజుల్లోగా వారి పిల్లలకు నోటీసులు పంపాలని ఆదేశించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులు పాటించని వారికి జరిమాన లేదా జైలుశిక్ష ఉంటుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో రెండు అప్పిలేట్ దరఖాస్తులు రావడం జరిగిందని, అందులో ఒక దరఖాస్తుపై ఆర్డర్ వచ్చిందని, మరో దానిపై హైకోర్టు స్టే ఉందన్నారు. పలువురు సీనియర్ సిటిజన్లు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమశాఖ అధికారి సుధారాణి, ఆర్డీవో సుబ్రమణ్యం, డీఆర్‌డీవో ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, విలేజ్ ఇన్ పార్టనర్‌షిప్ ఎన్జీవో అధ్యక్షుడు నాగేంద్రస్వామి, సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

***భయం విడితే విజయం మీదే..***

భయం వీడితే విజయం మీది అవుతుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దాచవల్లమ్మయ్య ఫంక్షన్‌హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ వసతిగృహాల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ప్రేరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ , గిరిజన అభివృద్ధి శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మల్లికార్జున్ పాల్గొన్నారు.

***గద్దర్‌కు నివాళి..***

సామాజిక అసమానతలు, తెలంగాణ సాధన కోసం గళమెత్తిన ప్రజా యుద్ధనౌక గద్దర్ గొప్ప కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం అన్నారు. శుక్రవారం గద్దర్ జయంతి వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## అధికారం కోసమే అడ్డగోలు హామీలు

మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

తొక్కిందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. సీఎం రేవంత్ ఎన్నికల ప్రచార సభల్లో 6 గ్యారెంటీలు, 13 అంశాలు, 420 హామీలను ఇచ్చి ఓటర్లను దండుకుని అధికారంలోకి వచి 420 రోజులైనా ఒక్క గ్యారెంటీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయాడని విమర్శించారు. 420 పార్టీగా కాంగ్రెస్ నిలుస్తుందని ఎద్దేవా చేశారు. శుక్రవారం అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 594 మండలాల్లో 12,769 గ్రామాలు ఉండగా, మండలానికి ఒక గ్రామంలోని రైతులకే రైతు భరోసా నిధులు ఖాతాలో జమ చేసి మిగితా రైతులకు మొండిచేయి చూపారని అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 13 మండలాలు ఉండగా, కేవలం 13 గ్రామాల రైతులకు రైతు భరోసా వేసి చేతులు దులుపుకున్నదని మండిపడ్డారు. ఎకరానికి 17,500 రైతు భరోసా వేయాల్సి ఉండగా, కేవలం రూ.6 వేలు వేసి రైతులను మోసం చేశారని పేర్కొన్నారు. హామీలను అమలు చేయడంలో విఫలమయ్యామని సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజానికానికి బహిరంగ క్షమాపణ చెప్పి రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయడంతోపాటు 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, పట్టణ మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలి

- డీఈవో అబ్దుల్ గని

మాట్లాడుతున్న డీఈవో అబ్దుల్ గని

వనపర్తి టౌన్, జనవరి 31 : విద్యార్థుల్లో నైపుణ్యాలా భివృద్ధిని పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ సమావేశాలను నిర్వహించగా, ప్రతి పాఠశాల నుంచి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు హాజరయ్యారన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను వినిటినీ విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణకు డైట్ కళాశాల కో-ఆర్డినేటర్ రామకృష్ణ, జిల్లా సమన్వయకర్త మహానంది, రిసోర్స్‌పర్సన్ కృష్ణమోహన్, విష్ణువర్ధన్‌గౌడ్ హాజరయ్యారు.

### సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ

అయిజ, జనవరి 31 : జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం అయిజ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో రాములు ఆధ్వర్యంలో మండలంలోని కేజీబీవీతోపాటు మండలంలోని 8 జేడ్పీహెచ్ఎస్‌ల నుంచి 24మంది విద్యార్థులు ఆన్‌లైన్ సైన్స్ టాలెంట్ టెస్టుకు హాజరైనట్లు జైపాల్‌రెడ్డి తెలిపారు. టాలెంట్ టెస్టులో జెడ్పీహెచ్ఎస్ ఉత్తనూర్ విద్యార్థులు లక్ష్మీనారాయణ, చిరంజీవిగౌడ్, జెడ్పీహెచ్ఎస్ యాపదిన్నె విద్యార్థి బీచుపల్లి, జెడ్పీహెచ్ఎస్ మేడికొండ విద్యార్థిని జ్యోతిలు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టుకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషుఫణిశర్మ, మల్లేశ్‌కుమార్, పీడీ సతీశ్, భాస్కర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అభినందన

పెద్దమందడి, జనవరి 31 : రాష్ట్ర భౌతికశాస్త్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి బౌతిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌ను శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌లో వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పాల్గొని ప్రదర్శనలిచ్చారు. ప్రదర్శనలో ప్రథమ స్థానం కేజీబీవీ విద్యార్థిని పి.అక్షయ, బలిజపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఉదయ్‌కుమార్, ద్వితీయ స్థానంలో జెడ్పీహెచ్ఎస్ పెద్దమందడికి చెందిన వి.మహేశ్, కార్తీక్, జగత్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన శివకుమార్ నిలిచారు. వీరిని ఎంఈవో విష్ణు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శాంతన్న, భౌతికశాస్త్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బలరాముడు, సభ్యులు జగదీశ్ బాబా, వెంకట స్వామి, ఉపాధ్యాయులు అనిత, నారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను.. నట్టేట ముంచిన కాంగ్రెస్

రైతులతో ర్యాలీ నిర్వహిస్తున్న విజయ్‌కుమార్

- బీఆర్ఎస్ నేత విజయ్‌కుమార్

మల్దకల్, జనవరి 31 : కేసీఆర్ పాలనలో రైతులు సంబురంగా సాగు చేయగా, కాంగ్రెస్ పాలనలో సాగు ప్రశ్నార్థకంగా మారిందని బీఆర్ఎస్ నాయకుడు కురువ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల రెవెన్యూ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున రైతులతో కలిసి ర్యాలీగా మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మూడు విడుతలుగా రైతు భరోసా ఎగ్గొట్టి జనవరి 26న ఇస్తామని ప్రకటించి మండలానికి ఒక్క గ్రామానికి ఇస్తామని రైతులను మోసం చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు దిక్కే లేదని, 420 దొంగ హామీలిచ్చి ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి రైతులపై కపట ప్రేమను కట్టిపెట్టి వారి సంక్షేమానికి రైతుభరోసా నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం రెవెన్యూ, వ్యవసాయశాఖ కార్యాలయం, బస్టాండ్ ప్రదేశాల్లో గోడలకు పోస్టర్లు అతికించారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గ్రామాల్లో పర్యటించినప్పుడు పథకాలపై నిలదీయాలని కోరారు. కృష్ణ, బజారి, నరసింహ, లక్ష్మన్న, తిమ్మప్ప, వెంకటేశ్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

- 420 పార్టీగా కాంగ్రెస్
- రైతులకు ఎగ్గొట్టిన రైతు భరోసాను విడుదల చేయాలి
- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

అయిజ, జనవరి 31 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనే కాంక్షతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను తుంగలో

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

గోపాల్‌పేట, జనవరి 31 : విద్యార్థులు కోడింగ్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీలో డిసెంబర్ 6వ తేదీన ప్రారంభించిన కోడింగ్ పాఠశాల తరగతి గదిని శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులు కోడింగ్ ఏ విధంగా నేర్చుకుంటున్నారని పరిశీలించారు. విద్యార్థులకు ఏ సందేహాలున్నా లైవ్ స్ట్రీమింగ్‌లో ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీసీఈవో శుభలక్ష్మి, తాసీల్దార్ తిలక్‌రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ దీప్తి ఉన్నారు.

***బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు***

గద్వాల టౌన్, జనవరి 31 : బాధ్యతాయుతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్లు నర్సింగ్‌రావు, లక్ష్మీనారాయణ అన్నారు. మున్సిపల్ మేనేజర్ ఎల్లారెడ్డి శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిస కావొద్దు

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, జనవరి 31 : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఐడీవోసీలోని తన చాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అధికారులు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని హెచ్చరించారు. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెంచాలని పోలీసులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో మత్తు వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, అధికారులు సునంద, సక్రియానాయక్, హృదయరాజు, సంధ్యాకిరణ్, శ్రీను పాల్గొన్నారు.

### రుణ దరఖాస్తు గడువు పొడిగింపు

వనపర్తి టౌన్, జనవరి 31 : జిల్లాలోని మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు ఆర్థిక పునరావాసం పథకంలో భాగంగా రుణాలు పొందేందుకు ఫిబ్రవరి 12 వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు జిల్లా సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు దివ్యాంగులకు ఆర్థిక పునరావాస పథకంలో భాగంగా జీవనోపాధి పొందేందుకు రుణాలు వందశాతం రాయితీతో రూ.50వేల చొప్పున 20 యూనిట్లు మంజూరు చేశారని, అర్హులైన దివ్యాంగులు tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### కేసు నమోదు

అలంపూర్ చౌరస్తాలో, జనవరి 31 : జిల్లేడుదిన్నె గ్రామానికి చెందిన కాశపోగు రాజు అనే వ్యక్తి ఉండవల్లి మండలం పుల్లూరు శివారులో 2 ఎకరాల 12.5 సెంట్ల భూమిని కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకున్నాడు. గత డిసెంబర్ 21వ తేదీన తన భూమి దగ్గరకు వెళ్లగా అప్పటికే అక్కడున్న అశోక్‌కుమార్, మురళి, నాగేశ్వర్‌రెడ్డి, కామేశ్వరసింగ్, రఘువీరసింగ్ అనే వారు ఈ భూమి మాది నీది కాదు అంటూ కులం పేరుతో దూషించి, అంతు చూస్తామని బెదిరించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ వెల్లడించారు.

### పాఠశాల తనిఖీ

గోపాల్‌పేట, జనవరి 31 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి యుగేంధర్, జీసీడీవో శుభలక్ష్మి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలతోపాటు, మౌలిక వసతులు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాకాంత్ ఉన్నారు.

### విధుల నుంచి టీచర్ తొలగింపు

అయిజ, జనవరి 31 : అయిజ పట్టణంలో కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థినిని వాతలు పడే విధంగా కొట్టిన టీచర్‌ను విధుల నుంచి తప్పించినట్లు డీఈవో మహ్మద్‌అబ్దుల్ గని శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థికి అయ్యే వైద్యఖర్చులను పాఠశాల యాజమాన్యం భరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజలకు కేసీఆర్ యాదికొస్తున్నాడు..

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

వడ్డేపల్లి, జనవరి 31 : గత ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి నేడు లేవని గ్రామాల్లో ప్రజలు కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉన్నామని ఆయనను యాది చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ అన్నారు. శుక్రవారం శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పాలన ఎలా ఉందంటే సంతలో గారడివాడు చేస్తున్న కుప్పిగంతుల వలే ఉందని ఎద్దేవా చేశారు. సభలు పెట్టడం దరఖాస్తులు తీసుకోవడం, సర్వే చేయడం తప్పా ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. మండలంలో ఒక్క గ్రామానికే పథకాలు ప్రారంభించి చేతులు దులుపుకొన్నారని, స్థానిక ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, బాణాల శ్రీను పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు

మాట్లాడుతున్న ఎంపీడీవో ఆంజనేయరెడ్డి

గద్వాల అర్బన్, జనవరి 31 : వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా జిల్లాలో పది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. చేతిపంపులు, సింగిల్‌ఫేస్, త్రీఫేస్ మోటర్లు, ఓపెన్ వెల్స్, పైప్ లైన్ లీకేజీల రిపేరు వంటివి గుర్తించి పనులు చేపట్టాలన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు మిషన్ భగీరథ ఇంజినీర్లు పర్యటనలు ఉంటాయని, ఏమైనా తాగునీటి సమస్యలుంటే టోల్ ఫ్రీ 1800-599-4007 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

***తాగునీటి ఎద్దడి రానీయొద్దు***

మల్దకల్, జనవరి 31 : వేసవిలో ఏ గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి రానీయకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆంజనేయరెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీవో రాజశేఖర్, సూపరింటెండెంట్ నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## మీ నిర్లక్ష్యం కుటుంబానికి శాపం కావొద్దు

ఎర్రవల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పోలీసులు

- రవాణా శాఖ జిల్లా అధికారి మానస

వనపర్తి టౌన్, జనవరి 31 : నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాల బారినపడి కుటుంబ సభ్యులను కష్టాలపాలు చేయొద్దని రవాణా శాఖ జిల్లా అధికారి మానస సూచించారు. రోడ్డు రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నెల రోజులపాటు నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతిఒక్కరూ నియమాలు పాటించాలని సూచించారు. మద్యం తాగి, లైసెన్స్ లేకుండా, అతివేగం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సైలు జలంధర్‌రెడ్డి, సురేంద్ర, వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సైదులు ఉన్నారు.

***రోడు ప్రమాదాలను నివారిద్దాం..***

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 31 : ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను పదో పటాలం సిబ్బంది విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రవాణాశాఖ, పదోపటాలం అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వనపర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

## బీబీఎల్ సెషన్ - 2 టోర్నీ విజేత ఎంఎం డీజే టీం

ట్రోఫీ అందుకుంటున్న ఎంఎం డీజే జట్టు

అయిజ, జనవరి 31: పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన బీబీఎల్ సెషన్ - 2 క్రికెట్ టోర్నీ విజేతగా ఎంఎం డీజే టీం నిలిచింది. గత పది రోజులుగా జరిగిన టోర్నీలో 8 జట్లు పాల్గొన్నాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 77.777 స్కోర్‌తో ఎంఎం డీజే జట్టు మొదటి విజేతగా నిలువగా, ఎస్ఎన్ఆర్ జట్టు 55.555 స్కోర్‌తో రెండో స్థానంతో సరిపెట్టుకున్నది. విజేత జట్టుకు డాక్టర్ రవికుమార్, మల్లయ్య, ఉత్తమ్‌సింగ్ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో తిరుమల్‌రెడ్డి, రఘు, మహేశ్వర్‌రెడ్డి, విక్రాంత్, కిరణ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, ZAKIYA SULTANA W/o MOHAMMED DASTAGIR SALMAN FARSI, R/o H.No: 6-4-25/26, Habeeb nagar Mahabubnagar. In my old passport my spouse name is mentioned as MOHAMMED DASTAGIR kindly change the name as MOHAMMED DASTAGIR SALMAN FARSI.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748